నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
శుక్రవారం
08, ఆగస్టు, 2025

# గర్భిణీలు సాధారణ ప్రసవం జరిగేలా ఆహారనియమాలు పాటించాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 7:-** గర్భిణీలు సాధారణ ప్రసవం జరిగేలా ఆహారనియమాలు పాటించాలని జకు ఫుడ్, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపురం సెక్టార్ ముత్తిరెడ్డికుంట -3 అంగన్వాడీ కేంద్రం పరిధిలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ మమత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని, తగిన ఆరోగ్య పరీక్షలను చేయించుకొని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని, సిజేరియన్ లు చేయించుకోవడం వలన కలిగే ఇబ్బందులను గురించి, నార్మల్ డెలివరీ వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. గర్భిణీ ప్రసవించిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారన్నారు. అదేవిధంగా 6 నెలలు బిడ్డకు కేవలం తల్లిపాలు తప్ప ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని 6 నెలల తర్వాత తల్లిపాల తోపాటు అదనపు ఆహారాన్ని అందించాలని తెలిపారు. అదేవిధంగా గర్భిణీలు ఎటువంటి జంక్ ఫుడ్స్ కానీ, కూల్ డ్రింక్స్ కూడా తీసుకోకూడదని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, బ్లాక్ కో ఆర్డినేటర్ టీ.కవిత అంగన్వాడీ టీచర్లు నాగమణి, రెహానా, అంజలీదేవి, హెల్పర్లు హైమావతి, సైదమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందుబాటు, చౌక ధరలో కావాల్సినంత ఇసుక

### మిర్యాలగూడలో సాండ్ బజార్ ప్రారంభం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ ఆగస్టు 7:-** పేదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి పేదలకు అందుబాటు, చౌక ధరలో కావలసినంత ఇసుక విక్రయానికి సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్‌ను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లతో కలిసి గురువారం ప్రారంభించారు. చింతపల్లి ఎక్స్ రోడ్ లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబాటులో కావలసినంత ఇసుక లభ్యమయ్యేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్ట మొదటి సారి మిర్యాలగూడలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ దందా అరికట్టడంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. టన్నుకు 1250 రూపాయల చొప్పున కావలసినంత ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. ఇందిరమ్మ లబ్దిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుక తో పాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి బస్తాకు 50 రూపాయల చొప్పున తగ్గింపు ధరలో అందించనున్నట్లు తెలిపారు. ఇటికలు కూడా మార్కెట్ రేట్ కంటే ఒక రూపాయి తక్కువ కు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.హరిబాబు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, మైనింగ్ ఏడి జాకోబ్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# మిర్యాలగూడలో నర్సింగ్ కాలేజ్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదిస్తా





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 7:-** మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతానని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ హామీ ఇచ్చారు. గురువారం మిర్యాలగూడ సాండ్ బజార్ ప్రారంభ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నర్సింగ్ కాలేజీ గురించి ప్రస్తావించగా కాలేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారని రాష్ట్ర వైద్య విద్యా శాఖ డైరెక్టర్ కు లేఖ రాస్తానని ఆమె పేర్కొన్నారు. ఆసుపత్రి అదనపు భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. భవనం పూర్తయితే అన్ని వస్తాయని ఆమె అన్నారు. విచ్చలవిడిగా ఇసుక అమ్మకాలు జరగకుండా నీతిగా నిజాయితీగా ఇసుక అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. బజార్లో సిబ్బంది పెంచి మెరుగైన సేవాలందిస్తామన్నారు. నాణ్యమైన ఇసుక అందిస్తామని నల్లగొండ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. సాండ్ బజార్ తో అక్రమ ఇసుక రవాణా తగ్గుతుందని అయన అన్నారు.

# మృతుని కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 07:** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన నారబోయిన యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కామెల్ క్యూ సాఫ్టవేర్ కంపెనీ కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఒర్రె కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను

# బలోపేతం చేయడం ద్వారానే చేనేత పురోగతి

- మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజికి భారతరత్న ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 07:** గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని భూదాన్ పోచంపల్లి ని ఆయన మాజీ ఎమ్మెల్యే పొన్నాల శ్రీరాములతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చేనేత సహకార సంఘం లోని చేనేత వస్త్రాలను సందర్శించారు. ఇతర ఈ సందర్భంగా సంఘంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల ముఖాముఖి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఒక కుటీర పరిశ్రమ ద్వారా అంతర్జాతీయ స్థాయికి కళా ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ తన కళా నైపుణ్యంతో చేనేత కార్మికులు రూపొందిస్తున్న వస్త్రాల కళ ఎంతో అద్భుతమని ఆయన తెలిపారు. ఆనాడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన సహకార సంఘంల వ్యవస్థ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా నిర్వీర్యమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే సంవత్సరం పూర్తవుతున్న సహకార సంఘాల ఎన్నికలను జాప్యం చేయడం తగదని ఆయన తెలిపారు. మోడీ పాలన తోని భారతదేశంలో చేనేతకు పునర్ వైభవం దక్కిందని అందుకు నిదర్శనం ఆయన ప్రకటించిన చేనేత దినోత్సవం అని ఆయన తెలిపారు. నేడు కార్మికులు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని దానిని కార్మికుల సద్వినియోగపరుచుకునే దిశగా ముందు ఉండాలని ఆయన కోరారు. ప్రింటింగ్ చీరల వ్యవస్థను అరికట్టేందుకు ఆనాటి ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి ప్రభుత్వానికి నిర్మూలించడానికి కృషి చేసిన వ్యక్తిలో నేను ఒకడనని ఆయన తెలిపారు. నేడు ప్రింటింగ్ చీర వ్యవస్థ ద్వారా కార్మికులు చెప్పిన విధానంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిశ్రమను కోసం ప్రధాని మోడీ కి ఈ సమస్యను తెలియజేయడానికి ముందుంటానని ఆయన అన్నారు. పోచంపల్లి మెగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని సంకల్పానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. సహకార సంఘ ఎన్నికలు త్వరగా పూర్తి చేసి చేనేత రంగ అభివృద్ధి జరుగుతుందని దీనికి బాపూజీకి ఇచ్చిన ఘన నివాళి అవుతుందని ఆయన అన్నారు. భారతరత్న అవార్డును ఆచార్యకొండ లక్ష్మణ్ బాబుజికి ప్రకటించాలి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు. తెలంగాణ ప్రత్యేక ఏర్పాటు కోసం తన జీవితం త్యాగం చేయడంతో పాటు చేనేత కళాకారుల అభివృద్ధి వారి జీవన అభివృద్ధి తన ధ్యేయంగా బ్రతికిన వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ అని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాడు ఇందిరా గాంధీ ముఖ్యమంత్రి పదవి ఇస్తానని అన్నా కూడా తనకు తెలంగాణ కావాలన్న గొప్ప వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. ఆయన కార్మికుల కోసం సృష్టించిన సహకార సంఘాలు నేడు నిర్వీర్యంగా మారాయని ఆయన వాపోయారు. రాజకీయాలకతీతంగా చేనేత కార్మికుల అభివృద్ధి జరగాలంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలను ఏర్పాటు చేయాల్సిన అంశం ఎంతో ఉందని ఆయన తెలిపారు ప్రింటింగ్ వ్యవస్థను సర్వంగా నిర్మూలించాలంటే చేనేత కార్మికులంతా సంఘటితం కావాలని కోరారు. అనంతరం స్థానిక చేనేత కార్మికుడు కడివేరు చంద్రశేఖర్ నివాసంలో చేనేత ప్రక్రియకు సంబంధించిన కలను బండారు దత్తాత్రేయ తిలకించారు ఈ సందర్భంగా చేనేత కార్మికులు రూపొందిస్తున్న వసరకల నైపుణ్యాన్ని ఆయన కొనియాడారు. దాంతోపాటు పెండం వైకుంఠం ఇంటిని సందర్శించి మగ్గం ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర చేనేత కార్యవర్గ సభ్యుడు మాజీ హ్యాండ్లూమ్ డైరెక్టర్ కర్నాటి ధనంజయ, పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాములు, టై అండ్ ఐ అధ్యక్షుడు భారత లవ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు నోముల గణేష్, గంజి బసవలింగం, కర్నాటి బాలరాజ్, గోలనకొండ ప్రభాకర్, ఏల శ్రీనివాస్, మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ, భైర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## రైతు, భూ సమస్యల పరిష్కారానికి

# గొప్ప భూ భారతి చట్టం

- వ్యవసాయ కమిషన్ సభ్యులు సునిల్






**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 7:-** రైతు, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం గొప్ప చట్టమని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూ భారతి చట్టం రూపకర్త, ధరణి కమిటీ సభ్యులు ఎం. సునీల్ అన్నారు. మిర్యాలగూడ సాగు న్యాయ యాత్రలో భాగంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో గురువారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రైతులు తమ పని తాము చేసుకోవడం కాదని చట్టాల గురించి తెలుసుకోవాలని కోరారు. సాగు రంగంలో చట్టాల పాత్ర పెరుగుతుందని, చట్టాలు వినియోగించుకుంటే ఏరువాక సాఫీగా సాగుతుందని ఆయన అన్నారు. అనంతరం సబ్ కలెక్టరేట్ లో లీఫ్స్ పోస్టర్స్ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం అనే నినాదంతో తీసుకొని వెళ్తున్నామని సునీల్ అన్నారు. కార్యక్రమంలోరైతు కమిషన్ చైర్మన్ ఓఎస్డి శ్రీహరి వెంకటప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీఫ్స్ సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు అభిలాష్, జీవన్, మల్లేశ్, ప్రవీణ్, సందీప్, ఈ సందర్భంగా శ్రీభూమి సునీల్ రైతులతో 6 కీలక అంశాలపై చర్చించారు. భూమి సమస్యలు విత్తనం, సాగునీటి సమస్యలు, పంట రుణాలు, పంటల బీమా, మార్కెట్ సంబంధిత సమస్యలు వాటిపై ఉన్న చట్టపరమైన వివరాలను సూటిగా, స్పష్టంగా అందించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎస్.సురేష్, ఇంచార్జి ఎడిఎ డి.సైదా నాయక్ మిర్యాలగూడ వేములపల్లి, అడవిదేవులపల్లి మండలాల వ్యవసాయ అధికారులు డి.సైదానాయక్, కిషోర్ నాయక్, జి.సరిత, వ్యవసాయ విస్తరణాధికారులు అఫ్రీన్ గోపి రమేష్ సైదులు ప్రియాంక లావణ్య నితిన్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జోహార్, బిక్షమాచారి, వెంకన్న, సేవియా, శ్రీనివాస్, మధు పాండు రామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మిర్యాలగూడ, వేములపల్లి దామరచర్ల మండలాల ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# భూమి సునీల్ ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన

**నేరేడుచర్ల ఆగస్టు 07 నవభూమిప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశంలోనే గొప్ప చట్టం అని భూమి, రెవెన్యూ చట్టాల న్యాయ నిపుణులు భూమి సునీలు అన్నారు. గురువారం లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లిఫ్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాగు న్యాయ యాత్రలో భాగంగా నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూభారతి రెవెన్యూ, వ్యవసాయం, విత్తన చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విత్తనాలకు సంబంధించి 50 చట్టాలు ఉన్నాయని, 25 చట్టాలు రాష్ట్ర పరిధిలో, మరో 25 చట్టాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని వెల్లడించారు. విత్తన చట్టాలు మొత్తం 174 వరకు ఉన్నాయని, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు నష్ట పరిహారము పొందాలంటే విత్తనాలు కొన్న రసీదు, సంబంధిత వివరాలు ఉండాలన్నారు. విత్తనాలు అమ్మాలంటే సీడ్ లైసెన్స్ ఉండాలని, లైసెన్స్ ఉన్న షాపులోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలు కోర్టుకు వెళ్లకుండానే రెవెన్యూ అధికారుల పరిధిలోనే పరిష్కారమవుతాయన్నారు. రైతులు భూ చట్టాలు, హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అంతకు ముందు రైతులు భూమికి సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. భూదాన రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. పురుగు మందులు విపరీతంగా ఉపయోగించటం వల్ల మట్టి విషతుల్యమైందని విచారం వ్యక్తం చేశారు. విషపూరితమైన మట్టిలో పండిన పంటలు విషపూరితమై ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. నకిలీ విత్తనాలు వాడకుండా లోకల్ సీడ్స్ వాడాలన్నారు. తెలంగాణ విత్తనాలు మేలు రకంగా ఉంటాయని, వాటినే వాడాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సురిగి సైదులు, హుజూర్నగర్ వ్యవసాయ సాయ సంచాలకుడు రవి, మండల వ్యవసాయ అధికారి జావేద్, రైతులు



# ప్రజలకు చౌకగా నాణ్యమైన ఇసుక అందించేందుకు రాష్ట్రంలో మరిన్ని సాండ్ బజార్లు

### టీజీఎండిసి విసి అండ్ ఎండి భవేశ్ మిశ్రా



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 7:-** రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన చౌక ధరలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు మరిన్ని సాండ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం స్థానిక సాండ్ బజార్ లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రైవేటు, బహిరంగ మార్కెట్లో ఇసుక 5వేల నుండి 9వేల రూపాయలకు విక్రాయిస్తున్నందున ప్రజలకు మేలు, ప్రభుత్వానికి ఆదాయం రావాలన్న ఉద్దేశ్యంతో సాండ్ బజార్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 4 సాండ్ బజార్లున్నాయని మరో 10 వరకు సంగారెడ్డి, జగిత్యాల, కూసుమంచి, హనంకొండ, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఇసుక రాసుకుండా మైనింగ్ శాఖ అధికారుల నిఘా ఉందని ఆయన అన్నారు. అదేవిదంగా రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా అరికట్టెందుకు చిట్యాల వద్ద సీసీ కెమెరా, ఆర్టిఫిషల్ ఇంటలెన్జిష్యా తో పని గడ్తామని ఆయన అన్నారు. సమాన్యులకు సాండ్ బజార్లు ఉపయోగ పడ్తాయని ఆయన అన్నారు. ప్రస్తుతం మిర్యాలగూడ బజార్లో సుమారు నాలుగు వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలున్నాయని ఆయన తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





**నేరేడుచర్ల ఆగస్టు 07 ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈరోజు నేరేడుచర్ల మరియు పాలకీడు మండల ఉపాధ్యాయుల కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనైనది .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ పున్న నాగిని గారు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా రెండు మండలాల లోని 54 పాఠశాలలు, 85 69 మంది పాఠశాల పిల్లలు, 38 అంగన్వాడీలలోని 1135 మంది పిల్లలు అందరికీ మధ్యాహ్న బోజన అనంతరం2 నుండి 19 సం.ల పిల్లకు 400 మిల్లీ గ్రాముల (%వీస్త్ర%) 1 మాత్ర ఈ మాత్రలువేయవలసిందిగా ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా కోరనైనది .ఈ క్రమంలో %జనూ% సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, %వీజూ%, ఉపాధ్యాయుల పాల్గొన్నారు..

# దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆఫీస్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరం




**నేరేడుచర్ల ఆగస్టు 07 నవభూమిప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి ,హాస్పిటల్ మానేజ్మెంట్ బృందం వీరేంద్ర చారి ,క్లబ్ జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కీత కనకయ్య ,గ్యాట్ మెంబెర్ చిత్రం విశ్వనాథ్ ,క్లబ్ సభ్యులు గంధం శావయ్య,తుమ్మలూరి సైదిరెడ్డి,గ్రామపంచాయతి సెక్రటరీ మరియు సిబ్బంది,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వాసవి వనిత క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్

**నేరేడుచర్ల ఆగస్టు 07 నవభూమిప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం వాసవి వనిత క్లబ్ 104 గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్ యూనివర్సల్ బేకరీలో జరుపుకున్నాము ఫ్రెండ్షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసాము తంబోలా గేమ్స్ ఆటలు పాటలు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకున్నాము తంబోలా గేమ్ లో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చాము ఈ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఒకరికొకరు అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే విషెస్ తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ పిఆర్ఓ గారినె అరుణకుమారి, వాసవి మాత పారాయణం డిస్టిక్ ఇంచార్జ్ కందిబండ వాసంతి, వనితా క్లబ్ ప్రెసిడెంట్ గారినె జ్యోతి, వనిత క్లబ్ సెక్రటరీ చెరుకు కవిత, ఫాస్ట్ ప్రెసిడెంట్ నర్మద, పోలిశెట్టి సంధ్య, గరినే రాధిక, కందిబండ రజని, గొల్ల సద్గుణ,చందా మాధవి, వీరమల్ల రాజ్యలక్ష్మి, నోముల మాధవి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, గొల్ల పద్మ, నోముల మాధవి, సుజాత, కృష్ణవేణి, వనజ, రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు



# వికలాంగుల సింహగర్జన సదస్సును విజయ వంతం చేయాలి



**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**మాదిగ వికలాంగుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. గురువారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి దుమ్మ వెంకటేశ్వర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు,వితంతులకు,గీత కార్మికులకు,బీడీ కార్మికులకు,ఒంటరి మహిళలకు,వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా వికలాంగులకు 6000/- రూపాయలు,తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరి గానే 15000/- రూపాయల పింఛన్లు ఇవ్వాలని దాదాపు వికలాంగులకు సంబంధించి ప్రధానమైన 25 డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన సదస్సును మండలంలో ఉన్న వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వికలాంగుల భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుర్గం శంకరన్న, గంగారం గ్రామ కమిటీ వికలాంగుల అధ్యక్షులు మంతెన రాజశేఖర్,సత్యం,లావణ్య,సతీష్, కొలువురు సంతోష్,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం

**కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక**

**ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన**



**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున వైద్యాధికారి డాక్టర్.మౌనిక ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో బాగంగా తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని,మొదటి ఆరు నెలల నిండే వరకు తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, తల్లిపాలు బిడ్డను విరోచనాలు,నిమోనియా వంటి వ్యాధుల నుండి రక్షిస్తాయి అని అన్నారు.తల్లిపాలు బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం,ఊబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయి అని పేర్కొన్నారు.తల్లి పాలు బిడ్డ మేధాశక్తిని మెరుగు పరచడానికి తోడ్పడతాయని,బిడ్డకు క్రమంగా తల్లి చనుబాలు అందించడం ద్వారా తల్లికి రొమ్ము,గర్భాశయ, అండాశయ,క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందన్నారు.అదనపు బరువు తగ్గించు కోవడంలో తల్లికి సహాయ పడుతుందని,తల్లి బిడ్డల మధ్య ప్రేమ ఆప్యాయత పెరుగుతాయి అని సూచించారు.ఈ అవగాహన సమావేశంలో కాటారం వైద్యాధికారి డాక్టర్.మౌనిక,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పద్మ,లత,స్వరూప, గర్భిణీ స్త్రీలు,బాలింతలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు


**గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు మెమెంటోతో సత్కారాలు**



**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజున కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,అలాగే కాటారం మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో పాఠశాలల వారీగా గత సంవత్సరం 10 వ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో మెమొంటో మరియు డిక్షనరీ అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు.అలాగే కాటారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ ట్రస్ట్ సేవలు కాటారం మండలంలో ఎల్లవేళల అందించి మా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గంగిశెట్టి మధురమ్మ గారి కుమారుడు జగదీశ్వర్,వారి మిత్రులు సురేష్ బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజబాబు,శ్రీనివాస్,పవన్, ప్రతాప్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుదర్శన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆద్యరెడ్డినిఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి**



**జనగామ నవభూమి ప్రతినిధి:** చిన్నారి ఆద్య రెడ్డిని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిఆశీర్వదించారు.మడికొండలోని రెడ్డి కన్వెన్షన్లో నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్రెడ్డి మనుమరాలు నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ వేడుకకు స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులతో కలిసి చిన్నారి ఆద్యరెడ్డిని ఆశీర్వదించారు.

## ఆర్టీఐ అప్పీళ్ళపై సకాలంలో తీర్మానానికి వినతి



**జనగామ నవభూమి ప్రతినిధి** జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, ఎడ్యుకేషనల్ సోషల్ అండ్ సివిక్ ఆర్గనైజేషన్ (జేఈఎస్సిఓ నిర్మాణం) వ్యవస్థాపకుడు మొహమ్మద్ తఫ్జిల్ తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ను గురువారం మర్యాద పూర్వకంగా కలసి, ఆర్టీఐ రెండవ అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారం త్వరిత గతిన చేయవలసిన అవసరం పై వినతిపత్రం సమర్పించడం జరిగిందనీ తెలిపారుఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, సెకండ్ అప్పీళ్లు, ఫిర్యాదులు కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్నాయని దీనివల్లసమాచారహక్కులభించక ప్రజలున్యాయంనుండి దూరమవు తున్నారని ఆవేదనతో తెలిపారు ఆలస్యమైన,న్యాయం కాదన్నట్లు, న్యాయప్రక్రియ వేగవంతం కావాలని అభిప్రాయ పడుతున్నా మన్నారు.90రోజుల్లోపుఅప్పీలను పరిష్కరించే కఠిన గడువును అమలుచేయాలని,రియల్ టైం ట్రాకింగ్ సిస్టంఅందుబాటులో తేవాలని కోరారు.జిల్లా స్థాయిలో తరచుగా హియరింగ్స్ నిర్వ హించాలని ప్రత్యేక పెండింగ్ క్లియరెన్స్ డ్రైవ్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా,లలిత సహస్రనామ పారాయణం









**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలప ల్లి జిల్లా కాటారం మండలం బొప్పారం గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గురువారం రోజున శ్రావణ మాసం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, లలిత సహస్రనామ పారాయణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మహాదేవపూర్ భజన బృందం మరియు కాటారం భజన బృందం ల ఆధ్వర్యంలో సామూహికంగా నిర్వహించారు.ఇందులో బాగంగా ఆలయ ధర్మకర్తలు ఊర నందకిశోర్ – సృజన దంపతులు, డాక్టర్ ఊర నంద గోపాల్ – చైతన్య దంపతుల ఆదేశాల మేరకు పరాయణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి సముద్రాల రామాచార్యులు హనుమాన్ చాలీసా పారాయణం యొక్క ప్రాముఖ్యత,లలిత సహస్ర నామ పారాయణం చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి భక్తులకు క్లుప్తంగా వివరించారు.పురాణాల ప్రకారం హనుమాన్ చాలీసా అనేది ఆంజనేయ స్వామి శక్తిని వివరించే శ్లోకం అని,హనుమాన్ చాలీసా ను పఠించడం వల్ల శని దోషం నుండి విముక్తి లభించడంతో పాటు అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపాడు. హిందూ పురాణాల ప్రకారం అత్యంత ధైర్యం, ఎక్కువ బలం ఉన్న దేవుళ్లలో హనుమంతుడు ఒకరని తెలియజేశాడు.హిందూ గ్రంథాల ప్రకారం ఎనిమిది మంది చిరంజీవులు ఉన్నారని,చిరంజీవి అంటే మరణం లేని వారని,అందులో హనుమంతుడు ఒకరని తెలియజేశాడు.కలి యుగం అంతమయ్యే వరకు శ్రీరాముని పేరు జపిస్తూ భూమి పై నివాసం ఉంటాడని తెలిపాడు. అందుకే హనుమంతుణ్ణి ప్రసన్నం చేసుకునేందుకు ప్రతీ ఒక్కరూ హనుమాన్ చాలీసాను పఠించాలని సూచించారు.లలితా అష్టోత్తర శతనామావళి చదవడం వల్ల మీరు పడుతున్న కష్టాల నుంచి విముక్తి పొందుతారని, సమస్త ధోషాలు,పాపాలు తొలగిపోతాయని,అన్ని స్తోత్రాల్లో లలితా అష్టోత్తర శతనామావళి,లలిత సహస్ర నామావళి అత్యంత శక్తి వంతమైనవని ఇవి చదవడం వల్ల అంధకారం లో కూరుకు పోయిన మీ జీవితంలో వెలుగులు మొదలవుతాయని తెలియజేసారు.ఈ జీవితం ఇక నావల్ల కాదు అనే స్థితిలో ఉన్నా సరే మీరు మళ్లీ పునరుజ్జీవం పొందుతారని అన్నాడు.లలితా అష్టోత్తర శతనామావళి ప్రతిరోజూ పటించాలని సూచించారు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి సముద్రాల రామాచార్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో పులిహోర ప్రసాదం కొరకు గారెపల్లి లోని గిరిజ సూపర్ మార్కెట్ అధినేత ఉప్పల రోజా – గోవర్ధన్, అలాగే అన్నదాన కార్యక్రమానికి ప్రతాపగిరి గ్రామానికి చెందిన బజ్జూరి జ్యోతి – వెంకటేశ్వర్లు దంపతులు సహాయ సహకారాలు అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్య క్రమంలో బొప్పారం గ్రామ ప్రజలు,చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు,హనుమాన్ భక్తులు,అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.

## వర్షాకాలం కరంటుతో అప్రమత్తంగా ఉండాలి

◆ విద్యుత్ శాఖ ఏడీఈ డి.నాగరాజు ◆ చిదినపల్లి లో విద్యుత్ శాఖ అధికారుల పల్లెబాట కార్యక్రమం




**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామంలో గురువారం రోజున విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు.విద్యుత్ ప్రమాదాలను అరి కట్టేందుకు తీసుకునే చర్యల్లో బాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.గ్రామ ప్రజలకు వర్షాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ.. వ్యవసాయ బావుల వద్ద మోటార్లు,స్టార్టర్లను తడి చేతులతో తాకద్దని,మోటార్ల లో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయకుండా సంబంధిత మెకానిక్ ను సంప్రదించాలి అని సూచించారు.విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైనప్పుడు రైతులు,ప్రజలు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.మోటార్ల వద్ద స్టార్టర్ల ను చెక్క బాక్సులో ఎత్తుగా ఏర్పాటు చేసు కోవాలని,మోటర్లకు నేరుగా విద్యుత్ సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేసు కోవాలని తెలిపారు.వర్షాలకు తెగిపడిన విద్యుత్ తీగలు,కూలిన స్తంభాల వద్ద విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఇనుప రేకులకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని,ఇనుప తీగలను దండాలుగా కట్టు కోవద్దనీ తెలిపారు. పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు,తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని,ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను విని యోగించాలని,ముందస్తు జాగ్రత్తగా తప్పకుండా ఎర్తింగ్ చేసుకోవాలని కోరారు.చేతులతో ప్లగ్గు, మోటార్లను ముట్టు కోవద్దు అని చార్జింగ్ పెట్టి సెల్ ఫోన్ లో మాట్లాడొద్దు అని,విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తిని ముట్టుకోకుండా,అతడిని విద్యుత్ తీగల నుంచి వేరు చేసేందుకు కర్ర,ప్లాస్టిక్ వస్తువులతో ప్రయత్నించాలి అని పేర్కొన్నారు.వ్యవసాయ క్షేత్రాల వద్ద నాణ్యత గల పంపు సెట్ల ను వినియోగించాలని,ఇంట్లో,వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వైర్లు ఫెయిల్ అయిన వాటిని గుర్తించి నాణ్యమైన కొత్తవి వినియోగించాలని,పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగల కంచెను ఏర్పాటు చేయవద్దు అని,విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం అని అన్నారు.మోటారు రిపేర్లు అర్హత గల మెకానిక్ తో మాత్రమే చేయించాలని,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను గుర్తించి అధికారులకు చెప్పాలని,విద్యుత్ సిబ్బందితో కాకుండా సొంతంగా మరమ్మతులు చేయకూడదు అని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ డి.నాగరాజు,ఏఈ బి.ఉపేందర్,లైన్ మెన్ చంద్రమౌళి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం..

**పెద్దపల్లి నవభూమి:**-గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాం గాన్ని ప్రభుత్వం సన్నద్ధం చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహిస్తారా, గ్రామ పంచాయతీ ఎన్నిక లను నిర్వహిస్తారా అనే విషయమై స్పష్టత లేదు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఈ నెల 10వ తేదీకల్లా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతా?ధికారులు అన్ని జిల్లాల పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు జిల్లా పంచాయతీ అధికారి వీరబు చ్చయ్య బుధవారం మండల పంచాయతీ అదికారులతో సమావేశం నిర్వహించి మ్యాపింగ్ కోసం సన్నద్ధం చేశారు. జిల్లాలో జూన్ నెల వరకు సిద్ధంగా ఉన్న బ్యాలెట్ బాక్సులు ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అక్కడికి తీసుక వెళ్లారు. రాష్ట్రంలో ఎప్పుడైనా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉండడంతో ప్రభు త్వం హుటాహుటిన గుజరాత్ రాష్ట్రం నుంచి జిల్లాకు బ్యాలెట్ బాక్సులను తెప్పించింది. వడోదర నుంచి 905 బాక్సులు, ఉదయ్పూర్ నుంచి 560 బాక్సులు, మొత్తం 1,465 బాక్సులు మంగళవారం జిల్లాకు చేరాయి. ఇంకా కొన్ని రావాల్సి ఉన్నాయి.జిల్లాలో 263 గ్రామ పంచాయతీలు, 2,432 వార్డులు ఉన్నాయి. 2019లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వ హించగా, ఇప్పుడు కూడా మూడు విడతల్లోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. ఒక్కో విడతలో ఎన్ని కలు నిర్వహించేందుకు 1650 నుంచి 1800కు పైగా బ్యాలెట్ బాక్సులు అవసరం ఉంటాయని అధికారులు చెబుతున్నారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు తక్కువ బ్యాలెట్ బాక్సులు అవసరం ఉంటాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఖరారు చేసిన తుది ఓటర్ల జాబితాను అనుసరించి గ్రామ పంచాయతీల వారీగా ఓటర్లను వేరు చేసి, ఆ పంచాయతీలో ఉన్న వార్డుల సంఖ్య ఆధారంగా వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ చేయనున్నారు. గతంలో ఎన్నికలు నిర్వహించని లింగాపూర్, వెంకట్రావుపల్లి, ఎల్కలపల్లి గేట్లు తిరిగి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో నిర్వహించారు. కుందనపల్లి పంచాయతీ పరిధిలోని అక్బర్నగర్ను కార్పొరేషన్లో విలీనం చేశారు. ఇవిగాకుండా ప్రస్తుతం 263 పంచాయతీలు ఉండగా, కుందనపల్లితో కలుపుకుని 264కు చేరనున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం యేటా నాలుగు నెలలకోసారి ఓటర్ల జాబితాలను సవరిస్తు న్నది. 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుంది. గతంలో యేటా జనవరి మొద టి వారంలో ఓటర్ల తుది జాబితాను ప్రకటించే వారు. ఇప్పుడు నాలుగు విడతల్లో ఓటర్ల సవరణ చేస్తున్నారు. గత నెలలో పూర్తయిన ఓటర్ల సవరణ జాబితా ఆధారంగా గ్రామ పంచాయతీ వార్డుల వారీగా మ్యాపింగ్ చేయనున్నారు. ఆయా పంచాయతీల్లోని జనాభా, ఓటర్లను బట్టి 6 నుంచి 20కి పైగా వార్డులు న్నాయి. ఒక్కో వార్డులో 40 నుంచి 300కు పైగా ఓటర్లు ఉండనున్నారు. ఈ నెల 10వ తేదీ నాటికి మ్యాపింగ్ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడంతో సిబ్బంది సన్నద్ధమవుతున్నారు.



## ఏంఎస్ఎంఈలఅభివృద్ధికి కేంద్రం సదుపాయాలు కల్పించాలి


**వరంగల్ ఎంపి,డాక్టర్ కడియం.కావ్య**



**జనగామ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ఏంఏస్ఏంఈల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సదుపాయాలను కల్పించాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య డిమాండ్ చేశారు.తెలంగాణఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై లోక్సభలో వరంగల్ ఎంపీ ప్రశ్నించారు.ఈమేరకుస్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే వివిధ పథకాల ద్వారా తెలంగాణ ఏంఎస్ఎంఈలకు అందుతున్న మద్దతును వివరించారు. ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన చిన్న పరిశ్రమలు యంత్రాలు కొనుగోలు చేసేందుకు గరిష్టంగా రూ.25లక్షల వరకు 40శాతం సబ్సిడీ అందేలా ఎన్ఎస్ఎస్హెచ్ పథకంఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకునే వారికి 25%-%35శాతం సబ్సిడీ, పట్టణాల్లో 15%-%25శాతం సబ్సిడీ అందేలా పిఎంఈజీపి పథకంఉందన్నారు.ఎస్సి, ఎస్టి, మహిళలకు మరింత ప్రయోజనం ఉందని, హస్తకళల ఉత్పత్తులు చేసే వారికి విదేశీ ప్రదర్శనల్లో పాల్గొనడానికి సహాయం, రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ ఖర్చులను భరిస్తున్న ఐసి పథకం ఉందని పేర్కొన్నారు.జాతీయ హస్తకళల అభివృద్ధి పథకం(ఎన్ హెచ్ డి పి) ద్వారా తెలంగాణ కళాకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమోషన్లభిస్తోందనివివరించారు. అంతేకాకుండా డిజిటల్మార్కెటింగ్ కోసం.టీం.పిఎంఎస్,ఎంఎస్ఏంఈ గ్లోబల్ మార్ట్ వంటిపథకాలద్వారా ఏంఎస్ఏంఈలు,ఓఎన్డిసి, ఈ కాంద్ ఇండియా.కం వంటి ఈకామర్స్ సైట్లపై ఉత్పత్తులు అమ్మేఅవకాశంకల్పించామన్నార ఈసందర్భంగా ఎంపీమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింతకృషిచేయాలని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

**మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి**





**జనగామ నవభూమి ప్రతినిధి:** నియోజక.వర్గంలో మృతుల కుటుంబాలకు మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి పరామర్శించారు.జఫర్గఢ్మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన చావనబోయిన కుమార్ తండ్రి చావనబోయిన యాకయ్య దశ దినకర్మ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా యాకయ్య చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం జఫర్ గఢ్ వడ్డెగూడెం గ్రామానికి చెందిన జిట్టబోయిన సోమయ్య ఇటీవల మరణించగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారికుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**చేనేత కార్మికులకు విధిస్తున్న జియో ట్యాగ్ విధానాన్ని రద్దు చేయాలి**

**నిరుపేద చేనేతలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలి, చేనేత కుటుంబాలు బలపడే విధంగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలి**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 07:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో.. పాలకుర్తిలోని గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల సారయ్య, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మేడారపు సుధాకర్ లు మాట్లాడుతూ..శ్రమకు తగిన ఆదాయం లేకపోయిన పద్మశాలి,చేనేత కార్మికులు చేనేత పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్నారని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వడ్డీలేని రుణాలు, ప్రోత్సాహకాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ శుక్రవారం 08। ఆగస్టు,2025

## జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**కాటారం,ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీ లోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నేతకాని విద్యార్థి విభాగం హైదరాబాద్ ఇంచార్జి బీరెల్లి రజిని కుమార్ జన్మదిన సందర్భంగా చిదినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతలపల్లి ప్రైమరీ పాఠశాల, దంతాలపల్లి అంగన్వాడి కేంద్రం,చిదినపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు,నోటు పుస్తకాలు అంగన్వాడి కేంద్రంలో పలకలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా చిదినపల్లి గ్రామ పంచాయతీ తాజా మాజీ ఎంపిటిసి మహేష్ రవీందర్ రావు,మాజీ సర్పంచ్ గుడిసెల రాజిరెడ్డి లు పాల్గొనగా,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగడి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జూకంటి రమేష్,సీనియర్ నాయకులు జాడి శ్రీధర్ పటేల్,ఎలా లింగయ్య నేత,బోనాల రమేష్, మిట్టపల్లి రామకృష్ణ, హరిబాబు,మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కాయిరి పోచమల్లు,బాణాల మల్లేష్,మాచిడి సాగర్ గౌడ్, యూత్ నాయకులు కాయిరి రాజశేఖర్ నేత,అశోక్ టిల్లు,బౌతు కిషన్,రవిశంకర్,కరుణాకర్,మహేందర్, గ్రామ పెద్దలు,యువకులు,ఉపాధ్యాయులు సత్యం, భాగ్యలక్ష్మి, కావేరీ,సౌజన్య,అంగన్వాడీ టీచర్ కళ్యాణి,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వల్లెపు నర్సమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి.**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 07:**జనగామ జిల్లాపాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన,వల్లెపు నర్సమ్మ స్కూల్ అటెండర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మరణించిగా,విషయం తెలుసుకున్న కాంగ్రేస్ నాయకులు మృతురాలి ఇంటికి వెల్లి పార్థివ దేహానికి నివాళ్ళర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయినర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి చిన్న యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లోనే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, నాయకులు ఏలూరి యాకన్నా, పసులాది చిన్న యాకయ్య, తాజా మాజీ ఉప సర్పంచ్ మారజోడు సంతోష్, పసులాది లక్మయ్య, బొందుగుల కొండయ్య, బొట్టు శ్రీధర్, ఐలేని రామకృష్ణ, ఐలేని సంజీవ,పసులాది బొంబాయి సోమయ్య, కంజర్ల ప్రవీణ్, మల్యాల లక్ష్మణ్, వల్లెపు రాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్పిఎస్ జిల్లా కమిటీ ఎన్నిక



**మహాముత్తారం ఆగస్టు07 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీని జాతీయ అధ్యక్షులు దాస్ రామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా మాలోత్ నవరాం నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా అజ్మీర వేణు నాయక్, నునావత్ ధన్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నగవత్ రాజేందర్ నాయక్, గౌరవ అధ్యక్షునిగా జాటోత్ పర్తి నాయక్ లు ఎన్నికయ్యారు. జిల్లా యూత్ అధ్యక్షునిగా బానోత్ రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆలోత్ రూబీన్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులుగా కొర్ర జగపతి నాయక్, రాజారాం నాయక్, దన్ను నాయక్ రాములు, ధన్ సింగ్, తిరుపతి, హతిరాం, రఘురాం జగ్గ నాయక్ లు ఎన్నికయ్యారు.

## ముందస్తుగా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**మహాముత్తారం ఆగస్టు7 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పీకే) గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులంతా సోదరా భవంతో మెలగాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుల్తాన్ పాషా, ఉపాధ్యాయులు నవీన్, సదర్ లాల్, అంగన్వాడి టీచర్ రేణుక, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షునిగా నవరాం నాయక్ ఎన్నిక



**మహాముత్తారం ఆగస్టు07 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన మాలోత్ నవరాం నాయక్ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు వద్య దాస్ రామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 4వ రోజు ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం



**చేగుంట ఆగస్టు 7 నవభూమి:**శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రోజున నాలుగవ రోజు రథోత్సవం భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక కళలతో వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భక్తుల భజనలు,సన్నాయి వాయిద్యాలు,కోలాటాలు, చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ భక్తులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆమె పిల్లల నృత్య ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా వీక్షించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ వారికి బహుమతులు అందజేశారు.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను ఆకట్టుకోవడమే కాక, ఉత్సవానికి ఒక ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. ఇటువంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను నూతన తరం పిల్లలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నాయని కత్తి కార్తిక గౌడ్ అన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



**తంగళ్లపల్లి, నవభూమి:–**అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. బుధవారం తంగళ్లపల్లి మండలం బద్దనపల్లిలోని ఎస్ఎస్ గార్డెన్స్లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కలెక్టర్ సందీప్కుమార్ ఝూ, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అర్హులైన 1397 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులతో పాటు 2224 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి అందిస్తున్నామని వెల్లడించారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైందని ఆధార్ కార్డు, కరెంటు కనెక్షన్ ప్రభుత్వ పథకాల అమలులో కీలకమని అన్నారు. ప్రతి లబ్ధిదా రుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇంది రమ్మ ఇళ్లు, పింఛన్ వంటి అనేక సంక్షేమ ప?థకాలకు అర్హత వస్తుం దని స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రేషన్ కార్డులు ఆందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. ఇంది రమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిం డర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా శక్తి కింద క్యాంటీన్లు, మిల్క్ పార్లర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఫర్టిలైజర్ దుకాణాలు, ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూపతిరుపతిరెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీడబ్ల్యువో లక్ష్మీరాజ్యం, తహసీల్దార్ జయంత్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ నేరళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు పొన్న ల పర్శరాములు, ఆరెపెల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఖరారు చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే



**సిరిసిల్ల నవభూమి:–**స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లను ఖరారుచేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వరాదని సుప్రీం కోర్టు తీర్పులో ఉన్నప్ప టికీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ముందుకు తీసుకవచ్చి బీజేపీని బద నాం చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుచేయాల్సి న బీసీ రిజర్వేషన్లు 42శాతం ఎందుకు అమలుచేయడం లేదో సీఎం రేవంత్రెడ్డి సమాధానం ఇవ్వాలన్నారు. 243 ఆర్టికల్ ప్రకారం అమెండ్మెంట్ 73–74 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలే రిజర్వేషన్లను ఖరారు చేసుకోచ్చని అన్నారు. అయినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నాయకులు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. 12 శాతం ఉన్న ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు ఎందుకు కల్పించాలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరే షన్పై కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరే షన్ను అమలుచేయాలని చూస్తోందన్నారు. బీసీలను కాంగ్రెస్ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటు బీసీ విద్యార్థులకు రావాల్సిన రూ.8వేల కోట్లు ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిం రిజర్వేషన్లు తీసేసి 42 శాతాన్ని బీసీలకు కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేస్తే దానిని బీజేపీ ఆమోదిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ ఎప్పుడో ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, మహిళా మోర్చా జిల్లా మాజీ అ?ధ్యక్షు రాలు బర్కం వెంకటలక్ష్మీ, నవీన్, మల్లారెడ్డి, సురేందర్రావు పాల్గొన్నారు.

# కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలి



**సిరిసిల్ల నవభూమి:–**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులతో రిలే నిరాహార దీక్షలను బుధవా రం చేపట్టారు. దీక్ష శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు పాల్గొని దీక్షలో కూర్చోని మధ్యాహ్న భోజన కార్మికులకు దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10వేల చొప్పున జీతాన్ని వెంటనే అమలుచేయాలన్నారు. గత సంవత్సర కాలం నుంచి కోడి గుడ్ల బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బం దులు పడుతున్నారని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి వారిని ఆదుకోవాలన్నారు. అనంతరం ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ అనేక పోరా టాలు చేయడంతోనే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2వేలు పెం చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేత నం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యావసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్, మధ్యాహ్నభోజన కార్మికులుజుబేదా, లక్ష్మీనర్సవ్వ, విజయ, జ్యోతి, మమత, రోజా, లక్ష్మి, కొమురవ్వ, ఇమాం బేగం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చెదరని ఆదరణ

**గద్వాల, నవభూమి:–**ఫ్యాషన్లు మారుతున్నా, ఆధునిక వస్త్ర ధారణకు మహిళలు, యువతులు ప్రాధాన్యం ఇస్తున్నా, చేనేత పట్టు, కాటన్ చీరలకు మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదు. ఇలాంటి పట్టు, కాటన్ చేనేత చీరలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట, గద్వాల జిల్లాలు ప్రఖ్యాతిగాంచాయి. నారాయణపేట చేనేత కార్మికులు తమ కళానైపుణ్యంతో రూపొందించిన పట్టు, కాటన్ చీరలు మగువల మనసును దోచుకుంటున్నాయి. 124 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన నారాయణపేట చేనేత కార్మికులు టెంపుల్ బార్డర్తో రూపొందించే పట్టు, చేనేత చీరలు ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. ఈ టెంపుల్ బార్డర్కు తొమ్మిదేళ్ల క్రితం పెటెంట్ హక్కు కూడా లభించింది. మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ కూడా పేట పట్టు చీరను కట్టుకున్న వారిలో ఉన్నారు. నారాయణపేట మండలం కోటకొండకు చెందిన చేనేత కార్మికుడు యంగలి వెంకట్రాములు మగ్గంపై కుట్టులేని జాతీయ పతాకాన్ని నేసి, అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఇక్కడి నేత కార్మికులు నేసే పట్టు చీరల్లో రుద్రాక్ష, కోటకొమ్మ, టెంపుల్ బార్డర్ ప్రత్యేకం. వీటితో పాటు ఆధునిక యువతుల అభిరుచికి తగ్గట్లుగా నివాళి ధనవతి, ప్లేన్, నివాళి దనవతి కడ్డి, శంభు ప్లేన్, శంబు కడ్డి, నిపాణి ప్లేన్ బార్డర్లతో చీరలను తయారు చేసి, మార్కెట్లో పోటీ పడుతున్నారు. ఈ ప్రాంతం నుంచి పుణే, ముబై, సాంగ్లీ, షోలాపూర్, గుల్బర్గా, యాద్గీర్, నాగ్పూర్, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాలకు పట్టు, కాటన్ చీరలు ఎగుమతి అవుతుంటాయి. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది చేనేత కార్మికులున్నారు. గత ప్రభుత్వం 735 మగ్గాలకు జీయో ట్యాగింగ్ చేసింది.గద్వాల జరీకి అంతర్జాతీయ గుర్తింపు గద్వాల చేనేత జరీ చీరలు అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. సంస్కృతి సంప్రదాయాలకు గద్వాల చీర బ్రాండ్ అంబాసిడర్గా పేరొందింది. గద్వాల జరీ చీరలను కాటన్బాడీ, బార్డర్, కొంగులో చిలుకు(జరీ) కలిపి తయారు చేస్తారు. అందుకే గద్వాల జరీ చీరలకు భౌగోళిక గుర్తింపు లభించింది. అయితే గత పదేళ్ల నుంచి గద్వాల జరీ చీరలు మార్కెట్ సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి. మహిళల అభిరుచులు మారిపోవడం, తక్కువ బరువున్న చీరలకు ప్రాధాన్యం పెరగడం, ఆధునిక డిజైన్లున్న చీరలవైపు మహిళలు మొగ్గు చూపుతుండటం కొంత ఇబ్బందిగా మారింది. అయినా లెనిన్, జ్యూట్, టస్సర్ వంటి వివిధ రకాల చిలుకుతో తయారు చేస్తున్న జరీ చీరలకు డిమాండ్ బాగానే ఉంది. మాస్టర్ వీవర్స్ కూడా పవర్ లూమ్లో తయారైన చీరలను, గద్వాల జరీ చీరలుగా విక్రయిస్తుండటం ప్రధాన సమస్యగా ఉంది. దీంతో ఇక్కడి కార్మికులకు ఉపాధి లభించడం కష్టంగా మారింది.10 వేల మంది చేనేత కార్మికులు గద్వాల పట్టణంలో దాదాపు 320 జియో ట్యాగింగ్ మగ్గాలున్నాయి. గట్టు, మాచర్ల, ఆరిగిద్ద, అయిజ, రాజపోలి, ఎక్లాస్పూర్, గొర్లఖాన్దొడ్డి, అనంతపూర్ తదితర ప్రాంతాల్లో దాదాపు 3,400 జియో మగ్గాలుండగా, ట్యాంగింగ్ లేని మగ్గాలు 600 వరకు ఉన్నాయి. దాదాపు 10 వేల మంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. వారిని ప్రోత్సహించి, వృత్తికి భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ డెవలప్మెంట్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో వీవర్ సర్వీసింగ్ సెంటర్ ద్వారా సబ్సిడీపై జుకార్డ్స్ ఎలక్ట్రానిక్ యంత్రాలను అందిస్తోంది. ప్రస్తుతం గద్వాలకు ఎనిమిది యంత్రాలను అందించింది. దీని ద్వారా ఎక్కువ డిజైన్లతో జరీ చీరలను నేసే అవకాశం లభించింది. కార్మికులందరికీ వీటిని అందిస్తే గద్వాల చేనేతలు పునర్వైభవం సంతరించుకునే అవకాశం ఉంది.



## జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**చేగుంట ఆగస్టు 8 నవభూమి:** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా రక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రఘుపతి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీక ఈ పండుగను జరుపుకుంటారు అని, ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ అని, పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చల్లా లక్ష్మణ్,రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రాధా, రమ, రమదేవి, సరస్వతి, శ్రీవాణి,శారద, సురేందర్, ఉమాదేవి, ఉమా,ఉమామహేశ్వరి, హిమ వర్ష, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.


## మరణించి వెలుగు ప్రసాదించిన ముగ్గురు

**మూడు నేత్రాలను సేకరించిన నేత్ర నిధి**



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 7:–**తమ కుటుంబ సభ్యులు మరణించిన బాధలోనూ ఇతర జీవితాల్లో వెలుగులు నింపాలని సదుద్దేశంతో నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయమని డైమండ్ ఐ బ్యాంకు వ్యవస్థాపకులు డైమండ్ మా శెట్టి శ్రీనివాస్ అన్నారు.24 గంటల్లో మూడు ప్రాంతాలలో విడివిడిగా చనిపోయిన వారి కుటుంబ సభ్యుల అనుమతులతో నేత్రలను సేకరించి డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకు కి పంపించారు. సీతారామపురం చెందిన పీఠంపల్లి కమలమ్మ నేత్రాలను సేకరించారు. కుటుంబ సభ్యులు పీఠంపల్లి సప్తగిరి పీఠంపల్లి హరికృష్ణ పీఠంపల్లి లోహిత్ రాజ్ .పర్వతం పిపి.చారి వారి అనుమతితో సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన పారేపల్లి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులు పారేపల్లి అశోక్. పారేపల్లి రామారావు. పారపల్లి పద్మ .రాచకొండ రవికుమార్. దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన మునగాల సావిత్రమ్మ కుటుంబ సభ్యులు రేవంత్ కుమార్, అంజి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చినందుకు గాను లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. టెక్నీషియన్ బచ్చులేకూరి రమేష్ విస్తృతసేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో కర్నాటి రమేష్, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ మెయిన్ మిట్టపల్లి విజయభాస్కర్ క్లబ్ పిఎస్టీ నాయుడు స్వామి బృందం.

## కాల్వలో పడి ఉద్యోగి మృతి



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 7:–** మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామ సమీపంలో గురువారం ములకలకాల్వ మేజర్ అనుబంధ కాల్వపల్లి పంట కాల్వలో పడి అంజద్ అనే ప్రభుత్వ ఉద్యోగి మరణించాడు. మునిగే స్థితి లేని కాల్వలో పడి మరణించడం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి పోస్టు మోర్టెం నిమిత్తం మృతదేహన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 7:–**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణ శివారు సర్వేనెంబర్ 626లో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా డిఏఓ శ్రీనివాస్ శర్మ మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ రజినీకాంత్ కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కాలుష్య నివారణకు విరివిరిగా మొక్కలు నాటాలని శ్రీనివాస్ శర్మ కోరారు. నాటిన మొక్కలను పెంచవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇళ్లలో తమ తమ కాలనీలలో మొక్కలు నాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఓరవీంద్ర రెడ్డి, ఎస్ఎ అబ్బాస్, ఆర్ఐ టీ.రామకృష్ణ పాల్గొన్నారు.

